ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుంచి 29 వరకు సీషెల్స్ దేశంలో పర్యటిస్తారు.
2. న్యూఢిల్లీలో ఈరోజు జరిగే నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ 10వ ఉన్నతస్థాయి సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షత వహిస్తారు.
3. వెనిజులాలో సంభవించిన వరుస భూకంపాల కారణంగా ఇప్పటి వరకు 188 మంది మరణించగా, 1,500 మందికి పైగా గాయపడ్డారు.
4. ఐసీసీ మహిళల టీ 20 ప్రపంచ కప్‌లో నిన్న రాత్రి జరిగిన గ్రూప్-ఎ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

**PM SEYCHELLES VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి ఈనెల 29 వరకు సీషెల్స్ దేశంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆదేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా హాజరవుతారు. ఈ వేడుకలలో భారత రక్షణ దళాల బృందం , రెండు నావిక దళ నౌకలు పాల్గొంటాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. తన పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ పేట్రిక్ హర్మినీతో సమావేశం అవుతారు. ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించి, పరస్పర ఆసక్తిగల ప్రాంతీయ , అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నేతలు తమ

అభిప్రాయాలను పంచుకుంటారు.  అనంతరం ప్రధానమంత్రి ఆదేశ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తారు.

NSD

**SHAH - NCB**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో జరిగే నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ 10వ ఉన్నతస్థాయి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగాన్ని ఎదుర్కొనేందుకు చేస్తున్న ప్రయత్నాలను సమీక్షించి , బలోపేతం చేసేందుకు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రిత్వ శాఖలు , రాష్ట్ర ప్రభుత్వాలు , మాదకద్రవ్యాల చట్ట అమలు సంస్థల ప్రతినిధులు హాజరవుతారు. ఈ సందర్భంగా , వివిధ భాగస్వాములతో విస్తృత సంప్రదింపులు జరిపి రూపొందించిన మాదక ద్రవ్యాల నియంత్రణ 2026-2029 విజన్ డాక్యుమెంట్ ను అమిత్ షా విడుదల చేస్తారు.

NSD

**VP - MSME DAY**

న్యూఢిల్లీలో రేపు జరిగే MSME దినోత్సవం 2026- ఉద్యమి భారత్ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ అధ్యక్షత వహిస్తారు. దేశవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి , ఆవిష్కరణ, సమ్మిళిత అభివృద్ధిని ముందుకు నడపడంలో MSME లు పోషించే కీలక పాత్రను గుర్తు చేసుకుంటూ ప్రతి యేటా జూన్ 27వ తేదీన MSME దినోత్సవాన్ని జరుపుకుంటారు. దృఢమైన, సాంకేతికత ఆధారిత, పోటీతత్వంతో కూడిన , భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే MSME పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ ఏడాది కార్యక్రమం ప్రాధాన్యతనిస్తుందని సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలోని MSME లను బలోపేతం చేసేందుకు అత్యాధునిక డిజిటల్ వేదికలు , పోర్టల్స్ ను ప్రారంభిస్తారు. వీటిలో PMEGP 2.0 పోర్టల్, SAMADHAAN 2.0 పోర్టల్, MSME గ్లోబల్ మార్ట్ 2.0 పోర్టల్, ఇతర సేవలు ఉన్నాయి.

NSD

**PIYUSH GOYAL**

భారత్ - UK సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతునిచ్చేందుకు ఒక శక్తివంతమైన ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. నిన్న లండన్ లో జరిగిన ఇండియా గ్లోబల్ ఫోరంలో మాట్లాడుతూ... భారత్ ఇప్పటివరకు కుదుర్చుకున్న ఒప్పందాలలో యునైటెడ్ కింగ్డంతో చేసుకున్న ఒప్పందం అత్యంత సమగ్రమైనదని పేర్కొన్నారు. భారత్-యుకె సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం అమలుకు సంబంధించి ఇరుదేశాల సంసిద్ధతను సమీక్షించేందుకు మంత్రి యుకెలో మూడు రోజుల అధికారిక పర్యటనలో ఉన్నారు. ఈ ఒప్పందం వచ్చేనెల 15వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. ఈ ఒప్పందం అంతర్జాతీయ ఉత్పత్తి సరఫరా వ్యవస్థలో ఇరుదేశాలను అనుసంధానం చేస్తుందని, ఆర్థిక సహకారం, వృద్ధిలో కొత్త మార్గాలను తెరుస్తుందని గోయల్ అన్నారు.

బైట్ ... పియూష్ గోయల్

NSD

**NTA - NEET UG**

ఈ నెల 21వ తేదీన జరిగిన నీట్ యూజీ 2026 పునఃపరీక్షకు సంబంధించిన తాత్కాలిక జవాబు పత్రాలను సవాలు చేసేందుకు అభ్యర్థులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఒక అవకాశాన్ని కల్పించింది. ఆన్సర్ కీ లు www.neet.nta.in లో అందుబాటులో ఉన్నాయని NTA ప్రకటించింది. విద్యార్థులు ఈ నెల 28వ తేదీ వరకు, ప్రతి ప్రశ్నకు రెండు వందల రూపాయల రుసుము చెల్లించి ప్రశ్నలను సవాలు చేయవచ్చని తెలిపింది. సవాలు అంగీకరించకపోతే , ఈ రుసుము పూర్తిగా వాపసు చేస్తామని పేర్కొంది. అంతేకాకుండా , ఫీజు వాపసు కోసం పునఃపరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ బ్యాంకు ఖాతా వివరాలను ధృవీకరించుకునేందుకు , అప్డేట్ చేసుకునేందుకు NTA ఒక పోర్టల్‌ను ప్రారంభించింది. బ్యాంకు వివరాలను ఈ నెల 30వ తేదీ వరకు అప్డేట్ చేసుకోవచ్చు.

NSD

**VENEZUELA - EARTHQUAKE**

రెండు శక్తివంతమైన భూకంపాల కారణంగా మృతుల సంఖ్య 188కి పెరిగిందని, మరో 1,520 మంది గాయపడ్డారని , 200 మంది ఇంకా శిథిలాల కింద చిక్కుకుపోయారని వెనిజులా జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు జార్జ్ రోడ్రిగ్జ్ ప్రకటించారు. రాజధాని కారకాస్ కు పశ్చిమాన సుమారు 160 కిలోమీటర్ల దూరంలో వరుసగా సంభవించిన 7.2, 7.5 తీవ్రత గల శక్తివంతమైన భూకంపాల వల్ల 2 వేల 927 కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోయాయని రోడ్రిగ్జ్ తెలిపారు. 1900 సంవత్సరం తర్వాత వెనిజులాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపం ఇదని పేర్కొన్నారు. రాజధాని కారకాస్‌కు ఉత్తరాన ఉన్న లా గుపైరా తీరప్రాంతంలో అత్యధిక నష్టం, ప్రాణనష్టం జరిగిందని తెలిపారు.

NSD

## MUHARRAM

ఈరోజు దేశ వ్యాప్తంగా మొహర్రం ను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. సత్యం , ధర్మం, న్యాయాన్ని రక్షించడం కోసం కర్బలా యుద్ధంలో ప్రాణాలర్పించిన ప్రవక్త ముహమ్మద్ మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల అమరత్వానికి గుర్తుగా ఈ రోజును పాటిస్తారు. ఈ సందర్భంగా తాజియా ఊరేగింపులు (పీర్ల ఊరేగింపులు) నిర్వహిస్తారు.

NSD

### LPG SUPPLIES

పారిశ్రామిక, వాణిజ్య ఎల్పిజి వినియోగదారులకు ఊరటనిస్తూ, గృహేతర LPG సరఫరాపై ఉన్న అన్ని రంగాల వారీ పరిమితులను ప్రభుత్వం తొలగించింది. పశ్చిమసియా సంక్షోభానికి ముందున్న స్థాయిలకు సరఫరాను పునరుద్ధరించింది. సంక్షోభానికి ముందు బల్క్ ఎల్పిజి పై ఉన్న సరఫరాను సంక్షోభానికి ముందున్న వినియోగ స్థాయిలతో పోల్చితే 50% మేర సడలించడం ద్వారా వాణిజ్య , పారిశ్రామిక వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తున్నట్లు పెట్రోలియం సహజవాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల LPG సరఫరా పరిస్థితి మెరుగుపడటంతో ఈ పునరుద్ధరణ జరిగింది.

NSD

**IMD WEATHER**

రాబోయే రెండు నుంచి మూడు రోజుల్లో గుజరాత్ , మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ లోని కొన్ని ప్రాంతాల్లోకి నైరుతి రుతుపవనాలు మరింతగా విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు రోజుల్లో పశ్చిమ బెంగాల్ , సిక్కింలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈరోజు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, బిహార్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

NSD

## T20 WC - RESULT

ఐసీసీ మహిళల టీ 20 ప్రపంచ కప్‌లో నిన్న రాత్రి జరిగిన గ్రూప్-ఎ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 136 పరుగులు చేసింది. భారత బౌలర్లలో రాధా యాదవ్ మూడు, శ్రీ చరణి రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం భారత్ షఫాలీ వర్మ అర్ధ శతకంతో రాణించడంతో 16.5 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. షఫాలీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

ప్రస్తుతం గ్రూప్-ఎలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా , ఆరు పాయింట్లతో భారత్ రెండో స్థానంలో ఉంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు సెమీ-ఫైనల్ స్థానాన్ని సురక్షితంగా ఖాయం చేసుకోవాలంటే ఎల్లుండి జరిగే మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను తప్పక ఓడించాల్సి ఉంటుంది.

NSD

**KAUSHAL MAHOTSAV - MSDE**

తెలంగాణలో రేపు కౌశల్ మహోత్సవ్-వరంగల్ 2026 కార్యక్రమాన్ని జరపనున్నట్లు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ నిన్న ప్రకటించింది. నైపుణ్యం గల అభ్యర్థులను

నేరుగా పరిశ్రమతో అనుసంధానించడం ఇంటర్వ్యూలను సులభతరం చేయడం , ఉపాధి అప్రెంటిస్షిప్ అవకాశాల ద్వారా స్థిరమైన జీవనోపాధికి మార్గాలను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యాలని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కార్యక్రమం వివిధ రంగాలకు చెందిన 50కి పైగా ప్రముఖ సంస్థలను ఒకచోట చేర్చి , రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువతకు 5 వేలకు పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని పేర్కొంది. ఈ మహోత్సవంలో వరంగల్ , పొరుగు జిల్లాల నుంచి వేలాది మంది ఆశావహ అభ్యర్థులు పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**SHEKHAWAT - EMWRGENCY PROGRAM**

దేశంలో అత్యవసర పరిస్థితి విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఏడాది పాటు జరిగిన కార్యక్రమాలలో భాగంగా నిన్న న్యూఢిల్లీలో జరిగిన ముగింపు వేడుకల్లో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. ఆ కాలాన్ని గుర్తు చేసుకోవడానికి , ప్రజాస్వామ్య విలువలను పునరుద్ఘాటించడానికి పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాటంలోని వీరులను గౌరవించడం, రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, దేశ సాంస్కృతిక వారసత్వాన్ని వేడుకగా జరుపుకోవడం వంటి వాటికి ఈ కార్యక్రమం అంకితం చేయబడిందని పేర్కొన్నారు.

NSD

**SHUKLA MP-I 25.06.2026**

**PM SEYCHELLES VISIT**

Prime Minister Narendra Modi will be on a state visit to Seychelles from 27th to 29th of this month to attend the Golden Jubilee celebrations of the National Day of Seychelles as the Guest of Honour. Prime Minister last visited Seychelles in 2015. External Affairs Ministry said in a statement that a contingent of the Indian defence forces, along with two Indian Navy ships, will participate in the celebrations. During the visit, Prime Minister will hold talks with President of Seychelles, Dr. Patrick Herminie and review the full spectrum of bilateral cooperation and exchange views on regional

and international issues of mutual interest. Prime Minister will also address the National Assembly of Seychelles and interact with members of the Indian diaspora. Our correspondent reports that India and Seychelles share a longstanding partnership rooted in shared historical, cultural and people to people ties. As a key maritime neighbour in the Indian Ocean region, Seychelles holds a special place in India's Vision MAHASAGAR (Mutual and Holistic Advancement for Security and Growth Across Regions) and the commitment to the Global South. The visit will reaffirm the strong and enduring friendship between India and Seychelles and reinforce the shared commitment of both countries to enhance the bilateral relationship across all sectors.

**CB/Suparna/0451**

**PIYUSH GOYAL**

Commerce and Industry Minister Piyush Goyal has said, the Free Trade Agreement (FTA) with the United Kingdom is the most comprehensive agreement that India has entered into so far. Addressing the India Global Forum (IGF) UK-India Week in London today, Mr. Goyal said, sky is the limit in terms of the economic benefits that will flow from the agreement. The minister reached the UK on a three-day visit to review the preparedness of both countries for the implementation of the India-UK Comprehensive Economic and Trade Agreement (CETA), which will enter into force from July 15. Mr Goyal added that the agreement will further integrate both countries into global value chains and open new avenues for economic cooperation and growth.

**[(null) - 1805- PIYUSH 2 - ]**

**<><><>**

**SHUKLA MP-I 26.06.2026**

**LPG SUPPLIES**

In a major relief to industrial and commercial LPG consumers, Government has removed all sectoral restrictions on the supply of Non-Domestic Packed LPG and restored supplies to the levels prevailing prior to the West Asia crisis. Ministry of Petroleum and Natural Gas said in a statement that the supply of bulk LPG, which had been suspended at the onset of the crisis, has been relaxed by 50 percent of the pre-crisis consumption levels providing significant relief to commercial and industrial consumers. The restoration follows the recent improvement in the LPG supply situation. The Government has also decided to reduce the diversion of C3-C4 streams to LPG pool. During the West Asia crisis, the Government

had issued orders under the Essential Commodities Act requiring C3-C4 streams to be utilised exclusively for LPG production, diverting them from petrochemical and other downstream uses, to augment domestic LPG production. The enhanced allocation of C3-C4 streams for non-LPG uses will be implemented while ensuring that the domestic LPG availability remains unaffected and aggregate indigenous LPG production is maintained at not less than 40 TMT per day. The Government has directed Oil Marketing Companies to continue maintaining comprehensive data on commercial and industrial LPG consumers to facilitate efficient planning and supply management. It has reiterated its commitment to expanding PNG connectivity. It said, commercial and bulk consumers who have already shifted to Piped Natural Gas (PNG) will continue to remain on PNG. Eligible LPG consumers having access to the PNG network, or those in the process of shifting to PNG, will be progressively transitioned to PNG in coordination with City Gas Distribution entities.

**CB/SUPARNA/RISHU/0445**

**SHUKLA MP-II**

**26.06.2026**

**VENEZUELA - EARTHQUAKE**

Venezuela's National Assembly President Jorge Rodriguez has announced that the death toll from two powerful earthquakes has risen to 188, with 1,520 others injured and 200 still trapped. Mr. Rodriguez stated that at least 2,927 families lost their homes after powerful back-to-back 7.2 and 7.5 magnitude earthquakes struck around 160 kilometers west of the capital, Caracas. The second earthquake was the strongest to hit Venezuela since 1900. The coastal region of La Guaira, north of the capital Caracas, suffered the heaviest damage and casualties. Mr. Rodriguez added that 250 buildings, primarily in La Guaira, have been damaged or destroyed.

Meanwhile, Venezuela's acting president, Delcy Rodriguez, has declared a state of emergency. Addressing the nation, Ms. Rodríguez announced the suspension of classes and non-essential activities until further notice. She also activated the public and private health networks in the most affected areas.

Acting President Rodriguez has acknowledged India's solidarity following the earthquakes, stating that it aligns with the spirit of cooperation between the people of India and Venezuela in times of difficulty. She welcomed Prime Minister Narendra Modi's remarks, in which

he expressed condolences and India's willingness to support relief efforts in the wake of the earthquakes' severe consequences. Quoting Mr. Modi's social media post, Ms. Rodriguez recognized the expressions of international support and conveyed gratitude for the solidarity Venezuela has received.

Rescuers are currently searching the rubble in Caracas and the state of La Guaira. Buildings were evacuated in places as far away as Brazil's Amazon, about 1,700 kilometers from Venezuela's capital, Caracas.

**CB/BAIG/Suparna/NET/0433**

**SANJIO EP-I 25.06.2026**

**KAUSHAL MAHOTSAV - MSDE**

The Ministry of Skill Development and Entrepreneurship (MSDE) today announced Kaushal Mahotsav, Warangal 2026, scheduled to be held on Saturday in Telangana. The event aims to connect skilled candidates directly with industry, facilitate on-the-spot interviews, and strengthen pathways to sustainable livelihoods through employment and apprenticeship opportunities.

The Ministry said that the upcoming Kaushal Mahotsav will bring together more than 50 leading employers from diverse sectors and offer over 5 thousand opportunities of employment for youth across Telangana. It added that Mahotsav is expected to witness participation from thousands of aspiring candidates from Warangal and neighbouring districts, creating a vibrant platform where local talent can engage directly with recruiters and explore opportunities aligned with their skills and aspirations.

**<><>ROHAN/SAKLEN/2019**

**MUHARRAM**

The Ashoora-e-Muharram is being observed with due reverence and solemnity in different parts of the country today. The day marks the martyrdom of Prophet Muhammad's grandson, Hazrat Imam Hussain and his companions,who laid down their lives for upholding truth, righteousness and justice in Karbala. Tazia processions will be taken out on the occasion. The Majaalis or religious meetings, highlighting the supreme sacrifice of Karbala Martyrs are also being organized. Elaborate security arrangements have been made on the occasion.

**SHAMIM IRFAN/URDU UNIT/MAIL/0643**

**SHUKLA MP-I 26.06.2026**

**SHEKHAWAT - EMERGENCY PROGRAM**

Union Culture Minister Gajendra Singh Shekhawat participated in New Delhi in the closing ceremony of year-long programmes commemorating 50 years of the Emergency yesterday. The event marked the culmination of a series of activities organised to remember the period and reaffirm democratic values.

On the occasion, the Union Minister visited the 'Long Live Democracy' and 'Digital District Repository' exhibitions. Addressing the gathering, Mr Shekhawat stated that the programme was dedicated to honouring the unsung heroes of the freedom struggle, strengthening constitutional democracy, and celebrating India's cultural legacy. He added that the observance serves as a reminder that arrogance and tyranny are short-lived and ultimately come to an end.

The Minister emphasized that democracy is not merely electoral politics, it is the freedom of expression and dissent, a free media, the dignity of citizens, and the supremacy of the Constitution. He further remarked that the Emergency, in hindsight, provided an occasion to reflect upon and truly appreciate the strength and the price of democracy, freedom, and the Constitution.

**(BYTE-GAJENDRA SINGH SHEKHAWAT)**

**<<https://www.youtube.com/live/9VgrOJMPMaQ?si=xLvHFnACPHsz0yFB>>**

The event marked fifty years since the 1975 Emergency, seeking to reinforce public awareness about the importance of democracy, constitutional values, and citizens' rights.

**CB/SAKLEN/0400**

**SANJIO EP-I 25.06.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has said that the conditions are favourable for further advance of southwest monsoon into parts of Gujarat, Madhya Pradesh, Chhattisgarh, Jharkhand, Bihar, Uttar Pradesh and Uttarakhand during the next three to four days. The IMD forecast heavy to very heavy rainfall over Sub Himalayan West Bengal and Sikkim for the next four days. According to IMD, heavy rainfall is expected over Bihar, Andhra Pradesh, Coastal Karnataka, Konkan, Goa, Madhya

Maharashtra, Telangana and Northeastern states tomorrow. The Met Department has predicted thunderstorms and lightning over Delhi, Punjab, Haryana, Chandigarh, Himachal Pradesh, Uttarakhand, Madhya Pradesh, Jharkhand, Odisha and Rajasthan during the next two days. Similar conditions are expected to prevail over parts of Chhattisgarh, Vidarbha, Rajasthan, Jammu and Kashmir, Ladakh, Tamil Nadu, Kerala, Mahe, Puducherry, Karaikal, Andaman and Nicobar Islands, Lakshadweep and Telangana till Saturday.

**<><> SAKLEN/RISHU/1958**

**SHUKLA MP-II 26.06.2026**

**T20 WC - RESULT**

In the ICC Women's T20 World Cup, India defeated Bangladesh by five wickets in a Group A clash in Manchester, England last night. After winning the toss and electing to bat first, Bangladesh posted 136 runs for the loss of eight wickets in the stipulated 20 overs. For India, Radha Yadav picked up three and Shree Charani took two wickets.

In reply, India comfortably overhauled the target, losing 5 wickets in 16.5 overs, riding on Shafali Verma's 53 runs off 34 balls. Shafali Verma was adjudged Player of the Match.

In another Group A stage clash, South Africa beat the Netherlands by 88 runs in Bristol to keep their semi-final hopes alive.

With this win, in Group A, India have six points from three wins and one loss, trailing Australia. Australia have won all four of their matches and are top of the group while South Africa, with three wins from four matches, are also strong contenders for a semi-final spot.

Now, the Harmanpreet Kaur-led Women in Blue will need to beat Australia on Sunday to comfortably secure a place in the semi-finals.

**CB/BAIG/NET/PTI/ANI/0408**